క్లుప్తంగా

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ఎస్ఈ మురళీమోహన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గవర్నర్‌పేటలోని ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. దీనిలో భవానీ మల్టీ స్పెషాలిటీ సెంటర్ డాక్టర్ భారతి, చంద్రశేఖర్, శివరామకృష్ణ పాల్గొని ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేశారు. బీపీ , షుగర్, ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు చేసి సూచనలు, సలహాలు అందజేశారు. 80 మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఈఈలు యు.హనుమయ్య, జీబీ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ముందుండాలి



సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ముందుండాలని డాక్టర్ మద్దుకూరి స్నేహ తెలిపారు. సత్యనారాయణపురంలోని సెయింట్‌జాన్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ 38వ వార్షికోత్సవం మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథి రెయిన్‌బో హాస్పటల్ గైనకాలజిస్టు డాక్టర్ మద్దుకూరి స్నేహ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల విద్యార్థులకు 4 గ్రూపుల వారీగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలు, కో-కర్కిక్యులర్ పోటీలు, వంద శాతం హాజరు, జీపీఎల్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రావిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఫణిరాజ్‌కుమార్, సెయింట్ జాన్స్ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ సుమన్ త్యాగరాజ్, చైర్మన్ మోనికా సుమన్, డైరెక్టర్ దీపిక తదితరులు పాల్గొన్నారు.

దాసాంజనేయునికి ప్రత్యేక పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం దాసాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి విశేషంగా సిందూరం, ఆకుపూజలు నిర్వహించారు. భక్తమండలి ఆధ్వర్యాన హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమాలను ఆలయ ఈఓ నాగిసేని భవాని, ధర్మకర్తల మండలి చైర్మన్ కనపర్తి కొండ పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీ జయంతి



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఫాల్గుణ పౌర్ణమి లక్ష్మీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం లెనిన్ సెంటర్‌లోని శ్రీషిర్డీ నాగసాయిబాబా–నాగమానసాదేవి మందిరంలో అమ్మవారిని లక్ష్మీదేవి అలంకరించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీదేవిని పంచామృతాలు, పలు రకాల పూలతో అభిషేకించారు. వసంతోత్సవం (హోలీ పండుగ) కావడంతో సాయిబాబాను పల్లకిలో ఊరేగించారు. మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిగింది.

విధుల్లో అలసత్వం వద్దు



పటమట(విజయవాడతూర్పు): క్షేత్రస్థాయి సిబ్బంది విధుల్లో అలసత్వంగా ఉండొద్దని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. నగర పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం 64 వ డివిజన్ కండ్రిక ప్రాంతంలోని పలు వీధుల్లో పారిశుద్ధ్య, యూజీడీ నిర్వహణ విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డివిజన్‌లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని తెలిపారు. కొంత మంది దుకాణ యజమానులు రోడ్డుపై చెత్తాచెదారం వేయడంతో వారికి జరిమానాలు వేశారు. సింగ్‌నగర్ చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో ఇంజినీరింగ్ పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో ప్రజారోగ్య శాఖాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన భక్తి గీతాలాపన

విజయవాడ కల్చరల్: భక్తనారద గాన సభ ఆధ్వర్యాన ఎంజీరోడ్డు పున్నమ్మతోటలోని శ్రీ సీతా సమేత రామాలయంలో మంగళవారం ఆధ్యాత్మిక గాయకుడు ఆకురాతి కోదండ రామయ్య ఆధ్వర్యాన భక్తి గీతాలాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భక్తరామదాసు రచించిన భద్రాచల రామదాసు కీర్తనలు, తాళ్లపాక అన్నమాచార్యల సంకీర్తనలు, జయదేవుడి అష్టపదులును మనోహరంగా ఆలపించారు. కీబోర్డ్‌పై దావులూరి వీరభద్రరావు, వయోలిన్‌పై చావాలి కృష్ణమోహన్ వాద్యసహకారం అందించారు. దేవాలయ అనువంశ ధర్మకర్త డాక్టర్ శేషుబాబు,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మహిళా సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిస్తున్నారని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. మంగళవారం ఎంజీ రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సరస్వతి సామ్రాజ్య అధ్యక్షులు అయ్యంకి మురళీకృష్ణ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరిగింది. ఆయన మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నారని చెప్పారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమలపూర్ణమ్మ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పి.పార్వతి, ఏపీ గ్రంథాలయ సంఘ ప్రధాన కార్యదర్శి రావి శారద, గ్రంథాలయ మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రమాదేవి, డి రమేష్, వై.ధనలక్ష్మి, కె.రాంబాబు, పీవీవీ ఫణిబాబు తదితరులు పాల్గొన్నారు.

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆడపిల్లగా పుట్టినందుకు గర్వించాలని 27వ డివిజన్ కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి, దిశ పోలీస్‌స్టేషన్ సీఐ వాసవి అన్నారు. దుర్గాపురం గౌతమ్ పాఠశాలలో మంగళవారం సాయంత్రం డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన మహిళా దినోత్సవం జరిగింది. దుర్గాపురం ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ, డాక్టర్ లిఖిత, కమ్యునిటీ ఆర్గనైజర్ భానుప్రియ, వాసవీ క్లబ్ సభ్యులు కల్పవల్లి తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు వసంతకుమార్, కార్యదర్శి రాము, కోశాధికారి గుర్రం ఏడుకొండలు, ఉపాధ్యక్షులు కనకాల వరప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ స్పోర్ట్స్: మహిళలను గౌరవించడం సమాజంలో ప్రతి పౌరుడి బాధ్యత అని డెప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర సూచించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని డీటీసీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రవాణా ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజబాబు, ఆర్టీవోలు ఆర్.జగదీశ్వరరావు, ప్రవీణ్, ఎంవీఐలు లాజర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మహిళలను సత్కరిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందపాటి శేషగిరిరావు



మహిళలను సత్కరిస్తున్న దృశ్యం

అన్నిరంగాల్లో మహిళల ముందంజ

పటమట(విజయవాడతూర్పు): పురుషులతోపాటు మహిళలు అన్ని రంగాల్లో ముందుండటం గర్వకారణమని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. 1 మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో ఆమె వీఎంసీ మహిళా ఉద్యోగులతో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా జీవితంలో రాజకీయంగా, ఉద్యోగులుగా మహిళలు రాణించి ఉన్నతంగా ఎదుగుతున్నారని, పురుషునితో సమానంగా రాణించడం గర్వకారణమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం , మహిళలను ప్రోత్సహిస్తూ 50 శాతం రిజర్వేషన్ విధానం, అనేక ఉన్నత పదవులను ఇవ్వటం మహిళా సాధికారతపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా కేక్ కోసి అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఆమె మహిళా దినోత్సవ స్థాపకురాలు, మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన క్లారా జట్కిర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అబ్దుల్ అకీమ్ హర్షద్, అదనపు కమిషనర్ (జనరల్) ఎం.శ్యామల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి. సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) డి.వెంకటలక్ష్మి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి) శకుంతల, జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ కె.బి.ఎస్.ఎస్ లతా, పీఏఎస్ రవిచంద్, మేనేజర్ బి.శ్రీనివాస్ రావు, మహిళా ఉద్యోగస్తులు పాల్గొన్నారు



మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కోస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి



మహిళా ఉద్యోగులకు మొక్కను అందజేస్తున్న డీటీసీ పురేంద్ర

పేదల కోసం సంక్షేమ పథకాలు

పాయకాపురం(విజయవాడరూరల్): వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పేదల కోసం సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పలువురు మహిళా లబ్ధిదారులు పేర్కొన్నారు. మంగళవారం 64వ డివిజన్ 285వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏపీ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజరెడ్డి, కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మతో కలిసి గడప గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వం నుంచి అందిన లబ్ధి వివరాల బ్రోచర్లను ఆయన అందజేశారు. కండ్రిక, ఎస్ఎసీబోసు నగర్, ఎన్టీ కాలనీల్లో 331 గడపలను సందర్శించారు. లంకపల్లి కమల అనే లబ్ధిదారు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం తనకు పునర్జన్మను ప్రసాదించిందని చెప్పారు. మరో లబ్ధిదారు తోట రాజేశ్వరి మాట్లాడుతూ వైఎస్సార్ కాపునేస్తం, రైతుబరోసా, ఆసరా, సున్నావడ్డీ, పింఛన కానుక పథకాలు అందాయన్నారు. రోడ్లు బాగు చేయించాలని పలువురు కోరారు. ఇంజినీర్ మాధవను పిలిపించి మాట్లాడగా రోడ్డు నిర్మించే ప్రతిపాదనలో వుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వంటి విజనరీ లీడర్ దేశంలో మరొకరు లేరన్నారు. రాష్ట్ర ప్రగతికి మహిళలే మూల స్తంభాలని, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఎసి బోస్ నగర్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీపీ స్టేషన్ పార్కు వద్ద స్థానికులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో డీఈలు గురునాథం, రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరావు, నాయకులు యర్రగొర్ల శ్రీరాములు, ఎస్‌కే ఇస్మాయిల్, జిల్లెల శివ, మేడా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణు

ఎస్ఆర్ఆర్‌తో తక్షశిల ఐఏఎస్ అకాడమీ అవగాహన ఒప్పందం

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్, యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి మంగళవారం తక్షశిల ఐఏఎస్ అకాడమీతో పరస్పర అవగాహన ఒప్పందం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాగ్యలక్ష్మి, తక్షశిల ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బీఎస్ఎస్ దుర్గాప్రసాద్ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఎస్ఆర్ఆర్ విద్యార్థులకు సాధ్యమైనంత వరకు ఉత్తమ తరగతి గదులు, కోచింగ్, స్టడీ మెటీరియల్, మాక్ టెస్ట్‌లు, ఆన్‌లైన్ క్లాసులు వంటివి అందుబాటులోకి వస్తాయి. ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు నాణ్యమైన సేవలు అందించడానికి సివిల్ సర్వీస్ కోచింగ్ ఇవ్వడంలో అనుభవమున్న తక్షశిల ఐఏఎస్ అకాడమీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. అకాడమీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల కెరీర్ గైడెన్స్ హెడ్, కె. అజయ్ బాబు ,సిబ్బంది పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలతో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, తక్షశిల ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ దుర్గాప్రసాద్

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి లక్ష్యాలను చేరుకోవాలని అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు ఎస్. వెంకటేశ్వరరాజు, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్వీ సుబ్బరాజు సూచించారు. ముత్యాలంపాడు గొట్టిముక్కల సూర్యనారాయణరాజు నగరపాలక సంస్థ పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక గ్రంథాలయం ఆధ్వర్యాన అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గ్రంథాలయం అధ్యక్ష, కార్యదర్శులు కె. సుబ్బరాజు, పీవీ సుబ్బరాజు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు ముగిసే వరకు నిత్యం అల్పాహారం అందజేస్తామని చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు సామంత పూడి చిన్నా, బెజ్జం రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక సంఘం నాయకులు కె.ప్రసాదరాజు, టి.శ్రీనివాసరాజు, టీవీ రామరాజు, కె. వెంటరాజు, స్కూలు ప్రధానోపాధ్యాయిని పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



టెన్త్ విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న అల్లూరి సాంస్కృతిక సంఘం నాయకులు

సందడిగా రంగుల పండుగ



రంగులు చల్లుకుంటున్న మహిళలు



నృత్యం చేస్తున్న మహిళలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): హోలీ పర్వదినాన్ని వన్‌టౌన్‌వాసులు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. వన్‌టౌన్‌లోని పలు ప్రాంతాల్లో నివసించే ఉత్తరభారతీయులు మంగళవారం హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహేశ్వరి సమాజ్ ఆధ్వర్యంలో నగరానికి సమీపంలోని కొండవీడు గార్డెన్స్ ప్రాంగణంలో మంగళవారం వేడుకలను నిర్వహించారు. ఫాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకొని ఏటా హోలీ వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ. అందులో భాగంగా సోమవారం కామదహనం జరుపుకున్నారు. మంగళవారం హోలీ పర్వదినాన్ని సంప్రదాయబద్ధంగా జరుపుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొండవీడు గార్డెన్స్‌లో జరిగిన వేడుకల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ పూర్తిగా రంగులలో మునిగి తేలారు. చిన్న, పెద్ద నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని ఎస్ఎన్‌పురం ఇన్‌స్పెక్టర్ వెంకటనారాయణ హెచ్చరించారు. నగరపోలీస్ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం డీపీపీ కె.శ్రీనివాసరావు, నార్త్‌జోన్ ఏసీపీ రవికాంత్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ వెంకటనారాయణ సిబ్బందితో కలసి సత్యనారాయణపురం పరిధిలోని పలు సమస్యాత్మక ప్రాంతాలోల స్ట్రీట్ వాక్ చేశారు. ముఖ్యంగా రైల్వేస్టేషన్, ట్రాక్‌ల పరిసరాలు, పెజ్జోనిపేట, పూర్ణానందంపేట, ఖుద్దుస్‌నగర్, బీఆర్టీఎస్ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ దుర్గామహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

తైక్వాండో జిల్లా జట్టులో భాష్యం విద్యార్థులు



విజయవాడ స్పోర్ట్స్: తైక్వాండో అండర్-11 రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించే జిల్లా జట్టులో గాయత్రినగర్‌లోని భాష్యం స్కూల్ విద్యార్థులు స్థానం దక్కించుకున్నారు. పలు బరువు కేటగిరిల్లో 17 మంది విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఎంపిక పోటీల్లో అర్హత సాధించారు. వారిని ప్రిన్సిపాల్ జి.బ్యూల, కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ఎం.అంకమరావు, కోచ్ పి.గౌరీశంకర్ పాఠశాలలో మంగళవారం అభినందించారు.

అక్రమ రవాణా బాధితుల పునరావాసానికి కృషి చేయాలి

– బాధిత మహిళలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అక్రమ రవాణా బాధిత మహిళల పునరావాసం, సాధికారతకు ప్రభుత్వాలు కృషి చేయాలని అక్రమ రవాణా బాధిత మహిళల రాష్ట్ర ఫోరం విముక్తి అధ్యక్షురాలు అపూర్వ, కార్యదర్శి పుష్ప కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అట్టడుగు, బలహీన వర్గాల ప్రజలు, మహిళలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అక్రమ రవాణా బాధితులకు పునరావాసం , పరిహారం అందించాలన్నారు. సమావేశంలో విముక్తి నాయకురాలు రజని, విముక్తి ఉపాధ్యక్షురాలు కె.జ్యోతి, లావణ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు సముచిత స్థానం

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే బలమని, పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభించడం తథ్యమని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ రుహుల్లా అన్నారు. వైఎస్సార్ సేవాదళ్ కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్‌గా సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ అమిత్ నియమితులయ్యారు. వైఎస్సార్ సీపీ 59వ డివిజన్ కమిటీ, ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో రీజనల్ కోఆర్డినేటర్‌గా ఎంపికైన అమిత్‌కు సింగ్‌నగర్ డాబాకొట్ల సెంటర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా, నేతలు ఎండీ హఫీజుల్లా, వైఎస్సార్ సీపీ నాయకులు చింతా శ్రీను, నిరంజన్, రాజు, హుస్సేన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



అమిత్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఖాజా తదితరులు

గంజాయి కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

పాయకాపురం(విజయవాడరూరల్): వాంబేకాలనీలో గంజాయి కల్గి ఉన్న వ్యక్తిని నున్న రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానికుల నుంచి అందిన సమాచారం మేరకు ఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బంది తో వెళ్లి తనిఖీలు చేయగా పండ్రాజు హరీష్ వద్ద కేజీ 200 గ్రాముల గంజాయి ని పట్టుకున్నారు. అతన్ని మంగళవారం అరెస్ట్ చేసి, కేసు నమోదు చేశారు.

సీఎం జగన్ ఏపీకి బ్రాండ్ అంబాసిడర్

పాయకాపురం(విజయవాడరూరల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తడం పై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంగళవారం విజయోత్సవం నిర్వహించారు. కండ్రికలో జరిగిన కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజరెడ్డి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు , పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కరిజ్మాతో దిగ్గజ కంపెనీలు ప్రత్యేకంగా విశాఖ సమ్మిట్‌కు హాజరయ్యాయని, భారీ పెట్టుబడులు వచ్చాయని చెప్పుకొచ్చారు. కేవలం రెండు రోజుల్లోనే ఏకంగా రూ.13,41,734 కోట్ల కు పైగా పెట్టుబడులకు 378 ఒప్పందాలు కుదుర్చుకోవడం పారిశ్రామిక వర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వం పై నమ్మకాన్ని రుజువు చేసిందన్నారు. వీటి ద్వారా రానున్న రోజుల్లో 6.09 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనుండటం సంతోషదాయాకమన్నారు. చంద్రబాబు పాలనలో పారిశ్రామిక అభివృద్ధి అంటే కేవలం కాగితాల మీదనే జరిగేదని ఎమ్మెల్యే విమర్శించారు. మహేంద్ర సత్యం అధినేత ఏపీ ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకోవాలని తన కుమారునికి చెప్పడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనదక్షతకు అద్దం పడుతోందని ఆయన అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కోశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు యర్రగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు, అలంపూరు విజయలక్ష్మి, ఎండీ షాహినా సుల్తానా, హఫీజుల్లా, ఇసరపు దేవి రాజారమేష్, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కోసి సంబరాలు చేసుకుంటున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కార్పొరేటర్లు, కార్యకర్తలు

జగనన్న కాలనీల పనుల్లో వేగం పెంచండి

ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా హౌసింగ్ విభాగ అధికారులకు సూచించారు. సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లోని తన కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. నున్న, సూరంపల్లి, కొండపావులూరు ప్రాంతాల్లో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై అడిగి తెలుసుకున్నారు. మూడు ప్రాంతాల్లో 14900 ఇళ్లను ప్రభుత్వం పేదలకు కేటాయించిందని వీటిలో ఒక్కొక్కటి ఒక్కో దశలో ఉన్నాయని వివరించారు. ఉగాదికి నున్న లేఅవుట్‌లో 600, సూరంపల్లిలో 400, కొండపావులూరులో 200 ఇళ్లు ప్రారంభించాలనే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. పేదల ఇళ్ల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ఎమ్మెల్సీ సూచించారు. హౌసింగ్ సెంట్రల్ డీఈ రవికాంత్, ఏఈ మహ్మద్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



హౌసింగ్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రుహుల్లా

అవకాశాలతో ఆర్థిక స్వావలంబన

మధురానగర్(విజయవాడసెంట్రల్): మహిళలు అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని, సమానత్వమనేది స్వయంగా తీసుకునేదని గ్రామిక విద్యాపీఠం పూర్వ సంచాలకులు విద్యాకన్నా అన్నారు. మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మహిళల ఆర్థిక స్వావలంభన అనే అంశంపై ఉపన్యాసం కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీరజ మాట్లాడుతూ విద్యార్థినిలు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం విద్యతో పాటు ఏదో ఒక నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకుని పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



పోటీల్లో విజేతలతో డిగ్రీ కళాశాల సిబ్బంది

వసతుల కల్పనకు ప్రాధాన్యం

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్ సింగ్‌నగర్ భారతమాత మందిరం రోడ్డులో రూ.40.54 లక్షల వ్యయ అంచనాతో చేపట్టిన తారురోడ్డు, తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజతో కలిసి ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ ఈ ఒక్క డివిజన్‌లోని మూడున్నరేళ్లలో రూ.22 కోట్ల నిధులు కేటాయించామని వివరించారు. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నగర శివారు ప్రాంతాల్లోకూడా వసతులు అందిస్తున్నామన్నారు, కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇసరపు దేవి, కొంగితల లక్ష్మీపతి, వైఎస్సార్ సీపీ నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, తోపుల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ, కార్పొరేటర్లు

పది ఫలితాలపై దృష్టి సారించండి

–ఆర్‌జేడీ నాగమణి

కంకిపాడు: పది ఫలితాలపై దృష్టి సారించాలని పాఠశాల విద్య ఆర్‌జేడీ నాగమణి సూచించారు. పునాదిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించారు. 8వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ట్యాబ్‌ల వినియోగం, పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థిపైనా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని, ఫలితాల మెరుగునకు కృషి చేయాలని సూచించారు. విద్యాప్రమాణాల పెంపుదలకు ప్రత్యేక బోధనా పద్ధతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కనకమహాలక్ష్మి, హెచ్ఎం పద్మలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.